

# కాలం కాటేసిన మనుషులు

యామినీ సరస్వతి

"సావిత్రీ! నా మాట విను. మంచి-మంచీ అనుకునేవాళ్లు మనుషులుగా బ్రతకలేరు! మనసునీ - మానాన్నీ బలి చేసయినా సరే నాలుగు రూకలు మూట గట్టుకుంటేనే మనుగడ సాధ్యం-మానవత్వం మానాభిమానాలు ఇవేవీ మనిషికి కూడూ గుడ్డా యివ్వవు. చూడు-ఈ ఇంట్లో వుంటోంది మీ రిద్దరు. తల్లీ-కూతురు. మీరు రోజూ ఫాక్టరీలో పనికి వెళుతోన్నారు. దాదాపు ఆరు రూపాయలు సంపాదించుకుంటున్నారు. కానీ నిజం చెప్పు! కడుపు నిండా తింటున్నారా ఏనాడయినా"

అతని మాటలు పూర్తి కానేలేదు. కస్సుమంది సావిత్రి.

"గిరిబాబూ! ఎన్నిసార్లు చేస్తావీ గీతా బోధ? వినీ వినీ నా చెవులు చిల్లులు పడిపోతున్నయ్. చెప్పిచెప్పి నీ నోరు మూతపడ వలసిందే కానీ ఫలితంలేదు. దయచేసి వెళ్లు"

ఫక్కుమని నవ్వాడతను. కానీ నవ్వాక అనవసరంగా నవ్వి ఆమె ఆత్మాభిమానాన్ని యింకా గాయపరుస్తున్నానేమో ననిపించిందతనికి.

"కోపగించుకోకు సావిత్రీ! బాగా ఆలోచించు. నీవెలా వున్నావ్? పద్దెనిమిదేళ్ల నీ కూతురెలా వుంది? ఆ వయసులో నీవెలా వుండేదానివి? ఆలోచించుకో!"

కూతురి మాటా తన వయసులోని మాట అతనెత్తగనే ఆమె కళ్లల్లో నీళ్లు తిరిగాయ్. మనసు అవైపు పరిగెత్తింది.

అవును! తను పద్దెనిమిదేళ్ల వయసులో యెలా వుండేది?

గజ్జెల గుఱ్ఱంలా కదనుతొక్కుతూ వుండేది యవ్వనం. పొంకానికి తగ్గ అందచందాలు తనవి. తను తండ్రికి ఒక్కతే ఆడపిల్ల. పదేళ్ల ప్రాయంలో తల్లి మరణిస్తే తల్లీ తండ్రీ తనే అయి కంటికి రెప్పలా కాపాడేడు తన తండ్రి! పదహారేళ్లు వచ్చేసరికి ఆయనకి నిలిచిన చోట కాలు నిలువలేదు. ఎదిగి గుండెల మీద కుంపటిలా కూర్చున్న కూతురికి పెళ్లి చేయకుండా వుండటం ఆయనకి సాధ్యపడలేదు. కాలికి బలపం కట్టుకుని తిరిగినట్టు తిరిగాడు. నాలుగయిదు జతల చెప్పు లరిగేక తనకి సంబంధం ఖాయమైంది.

కోడెనాగులా వుండేవాడు తన భర్త! వెనకా ముందూ ఎవరూ లేకుండా ముసలి తల్లితో కలిసి జీవిస్తూ నెలకు రెండొందలు తెచ్చుకుంటోన్న జయశంకర్ తనకీ తన తండ్రికీ నచ్చాడు. పెళ్లయిపోయి కాపురానికి వెళ్లింది తను. చీకూ చింతా లేని జీవితం. కొడుకు నాగేశ్వరరావు పుట్టేకనే తన తండ్రీ ఆయన తల్లీ పోయారు. అంతా యేవేవో అన్నా తాము ఏమీ అనుకోలేదు. ఎవరి జీవితానికి కెవరు కర్తలు? అనుకున్నారంతే!

మరో రెండేళ్లకి కూతురు శైలజ పుట్టింది ఇద్దరి పిల్లల్నీ రెండుకళ్లలా పెంచుకొచ్చారు. యిద్దరూ— రోజులు మారటంతో బ్రతుకు దుర్భరం కావటంతో కొద్దికొద్దిగా పిత్రీయం కరిగిపోసాగింది.

చివరికి భర్త రైల్వే యాక్సిడెంటులో పోయేనాటికి తమకు మిగిలింది రెండంతకాల




త్ర ప్రావిడెంట్ ఫండ్ అయిదు వేలు—ఎల్. ఐ. పీ. పదివేలు మాత్రమే!

ఆ మహాహామ వేలపీ పదిలక్షలుగా చూసు కుంటూ పిల్లల్నిద్దర్నీ పెంచి పెద్ద చేసింది. కూతురు స్కూలు చదువు ముగిసేనాటికి కొడుకు బియ్యే అయిపోవచ్చింది. కూతురు చదువు ఆగించి. కొడుకు ఎమ్. ఏ. కూడా చేశాడు.

అప్పుడే వచ్చింది తమ జీవితంలో అను కోని మార్పు—విధి క్రూరంగా శపించింది తమని.

"అలోచనల్లో పడ్డావేం సావిత్రీ!"

నిట్టూర్చింది సావిత్రి.

"అలా బయటికి వెళ్లి చూడు. ఎలాటి ఇళ్లల్లో బ్రతుకుతున్నావో నీవు. ఇది నీలాటి వాళ్లు వుండదగిన స్థలమేనా?"

అవును! అ యిల్లే యెలా వుంది? అసలిది యిల్లా? తరరం ఆరుగజాల కొలం—అందు లోనే ఓమూల దడి—అదే స్నానాల గది! మరోమూల వంటిల్లు! మధ్యనో నులకమంచం- రాత్రి తమ యిద్దరికీ అదే బెడ్‌రూం! పూర్వ విస్మృతులతో తమ కొంపని అలా పిలుచుకో వాలి.

ఇక బయటికి వెళితే—

భగవాన్! అది రోడ్డు కాదు—అది వీధి కాదు. నరకానికీ వైతరిణికీ మధ్యమున్న మార్గం—సగం వళ్ళు మాత్రమే కప్పుకున్న పిల్లలూ వాళ్ళు ఆడిస్తున్న ఆచ్ఛాదన అసలే లేని పసికూనలూ—వాళ్ళతో సమానంగా పోటాడుస్తూ తిరిగే కుక్కపిల్లలూ—పంది పిల్లలూ—కోడిపిల్లలూ—జనాభాసేకరణలో అందరినీ ఓకే కేటగిరిలో చేర్చినా నష్టంరాదనే రీతిలో వుంటారు. అందులో ఓ ఒక్కరూ నెలకోసారయినా నీళ్లముఖం యెరుగరు— వాళ్ళ తలలకో నూనె ఆముదం లాంటివి పురుడుతోనే పూర్తి అయివుంటాయి. వాళ్ళకి యేదయినా జబ్బు వస్తే ఎక్స్-రే తీయ నవసరం లేకుండానే ఎముకలూ అవీ లెక్క- పెట్టవచ్చు. అందులో నూటికి తొంబయి మందికి తల్లిపాలు తప్ప మరో ఆహారం దొరికే ఆస్కారం లేదు. బలహీనమై తమ శరీరాలే తమకి భారంగా వుంటో ఏ విధమైన మరో ఎంటర్‌టైన్‌మెంట్ లేని భర్తలకి శారీరక తృప్తిని కలిగించేందుకు మాత్రమే పనికివచ్చే ఆ భారతీయ మాతృమూర్తులు తమ పిల్లలకి కడుపు నింపేందుకు కూడా తగి నంత స్తన్యం యివ్వలేరు! ఆ పిల్లలని చూస్తే ఏ మనిషికూడా ఇది సస్యశ్యామల దేశం— ఇందులో ప్రతి మానవుడికీ కనీస అవసరాలు తీరుతున్నాయ్—అని మనసారా అనలేడు. అన్‌లెస్ హి యీజ్ ఎ పొలిటీషియన్.

అక్కడ నివసించే మనుషులకీ నాగరికతకీ వెయ్యేళ్లదూరం! అలా అని వాళ్ళని నిందిం చటం మహానేరమే అవుతుంది. కూటికీ గుడ్డకీ వెతుక్కోవటమే నిత్యజీవిత సంగ్రామ మైన మనుషులకి యెక్కడ చదువు? ఎక్కడ నాగరికత? చదువుకోటానికి పిల్లవాడిని బడికి పంపితే వాడికి పాతికేళ్ళు వచ్చేదాకా పోషిం చటం పెద్ద ప్రశ్న? వాడి ఖర్చులు మరో తీర్చలేని సందేహం! ఇహ వాటివల్ల తగి పోయిన రాబడి ఏ పంచవర్ష ప్రణాళికా యివ్వ లేని జవాబు. ఈ స్థితిలో చదువుకి పంపే అవసరం వున్నా అవకాశమెక్కడ?

ఇండియా పటంలో ఎడారిలాంటి ప్రదేశా లవి. పూర్తి భారతదేశ చిత్రానికి అడవులూ ఎడార్లూ ఎలా అవసరమో ప్రతి గ్రామ చిత్ర ణకీ ప్రతి పట్టణ నిర్మాణానికీ ఆ ప్రదేశాలూ తప్పని సరి! అవి భారతదేశానికి వెన్నెముక లయిన శ్రామికుల కొంపలు-వాళ్ల జీవితాలకి ప్రతిబింబాలు—

నిట్టూర్చింది సావిత్రి!

"నా మాట అర్థం చేసుకో! నేను నీ మేలు కోరేవాడిని. ఈ ప్రపంచమంతా వ్యాపారమయం! ప్యూర్ బిజినెస్! రచయి తలు తమ రచనల్నేకాదు రచనా శక్తినీ అమ్ముకుంటున్నారు. నటులు తమ నటనని అమ్ముకుంటున్నారు. చిత్రకారులు తమ కళని విక్రయిస్తున్నారు. రాజకీయ నాయకులూ తమ పలుకుబడిని కేష్ చేసుకుంటున్నారు. వ్యవ సాయదారులు ధాన్యాల్ని అమ్ముకుంటున్నారు. వాళ్ల అవసరాల్ని, బలహీనతల్ని కేష్ చేసు కుంటున్నారు వ్యాపారస్తులు.

ఇలా అడుగడుగునా వ్యాపారసరళి నిండి పోయింది. చివరికి ప్రాథమిక పాఠశాల మొదలుకొని విశ్వవిద్యాలయం దాకా విద్యని కొంటున్నారు జనం. ఈ స్థితిలో నీ చేతన యింది నీవు అమ్ముకుంటే తప్పేం?

శీలం, అభిమానం, గౌరవం ఇవేవీ కూడు పెట్టవు. అవన్నీ కడుపు నిండినవాళ్లు తమ లోపాల్ని కప్పిపుచ్చుకునేందుకు చేసే గారడీలు. డబ్బు వెంట అన్నీ వచ్చేస్తాయ్. కాలం కలిసి డబ్బు గడిస్తే, ఎవరు చెప్ప గలరు నీవు యీ పేటకి కౌన్సిలర్‌వి కావచ్చు ఆలోచించుకో. జీవితాన్ని మలచుకుంటావో- మట్టిపాలు చేసుకుంటావో?"

కాలే యినుముపై సమ్మెట వేశాడని యిహ అక్కడ ఆగకుండా బయటికి వచ్చి హుషారుగా ఈల వేసుకుంటూ వెళ్లిపోయా డతను—

తననీ స్థితికి తెచ్చిన పరిస్థితుల్ని గుర్తు చేసుకోసాగింది సావిత్రి.

* * *

"నాగూ!"

"ఊరికే అరవకమ్మా! ఏం చేయను చెప్పు. నా డిగ్రీతో వుద్యోగం వచ్చే ఆస్కా-

రము లేదు. ఎవరో ఒకరు వెనుక నుంచి తోయంది ముందుకుపోలేం మనం. మన వారంటూ ఎవరో ఒకరు పైనుండి లాక్కుంటేకానీ వుద్యోగం రాదు. ఆయనకి ఒక్కతే కూతురు. కూతుర్ని నాకు యిచ్చి యింట్లో పెట్టకోవాలని అనుకుంటున్నారు. ఆయనది మాత్రం తప్పేంవుంది? కొడుకా అమెరికాలో సెటిలయి పోయాడు. ఇంట్లో ఒక్కరూ బిక్కు బిక్కుమంటూ వుండలేడు కదా? ఎంత ఆలోచించినా నాకూ మరో మార్గం లేదు. అందుకని ఆ అమ్మాయినే చేసుకుంటాను.''

విభ్రాంతయిపోయింది సావిత్రి.

''ఇక శైలజ విషయమంటావా? ఆలోచిద్దాం మామగారు ఏదయినా మార్గం చూపక పోరు. ఆయన బేంక్‌లోనే మేనేజరుగా వుంటున్నాడో అబ్బాయి. అతనికిచ్చి....''


''నాగూ....నోర్మూసుకో....పెద్దయింటికి యిల్లరికం వెళుతున్నానని కళ్లు మూసుకొని పోయి మాటాడొద్దు. నీవూ నీ మామగారు అధికారం చెలాయిస్తోంటే వాడు మీకు సేవ జేస్తుంటే, నీ చెల్లాయి అనవాయితీగా నీకూ నీ భార్యకి పరిచర్యలు చెయ్యాలి కదూ? ఎంత దుర్మార్గుడివిరా నువ్వు.''

''ష్....ఏంటమ్మా ఇదంతా? నాకు తోచిన మార్గం చెప్పాను. నచ్చకపోతే నీ యిష్టం. ఎవరికయినా యిచ్చి చేసుకో - కట్నాలూ కానుకలూ నే తెచ్చి యివ్వలేను.

''నీవు యివ్వకపోయినా నా కక్కర్లేదురా! వెళ్లు! తక్షణమే నా ముందు నుంచి వెళ్లు. నీలాటి విశ్వాసఘాతకుడిని నమ్మి సొమ్మంతా తగలేసిన నాదిరా తప్పు! ఇప్పటి కయినా నేను చేతకానిదాన్ని కాలేదురా. నా చేతుల కష్టంపై సంపాదించి దాన్నో యింటిదాన్ని చేస్తాను. నీలాగా, నీ మామగారిలా, పెద్ద పెద్ద డిగ్రీల చాటున మనసుల్ని ఖూనీచేసే రాక్షసుడికి యివ్వలేకపోయినా పదిమందితో మంచి అనిపించుకోగల మనిషికి, రోజు కూలీతో బతికేవాడనయినా సరే యిచ్చిచేస్తాను.''

ఆవేశంగా తల్లి అంటోన్న మాటలకి నవ్వుతున్నాడు నాగేశ్వరరావు. డబ్బు లేనిది ఏ పని చేయలేం అనుకుంటూ తన వస్తువులు సర్దుకుని ఆనాడే వెళ్లిపోయాడు తన ఫ్రెండ్ గదికి.

వారం తిరిగేలోగా అతనికి పెళ్ళయి




పోయింది. పిలవటానికొస్తే బాగా దులిపేద్దామనుకున్న సావిత్రికి ఆ అవకాశమే యివ్వ లేదతను.

తర్వాత పరిస్థితులు ఎంత విషమించిందీ తను ఎలా అంచెలంచెలుగా దిగజారిపోతో బ్రతికుతున్నదీ ఆమెకు అర్థమై కొడుకుని క్షణ క్షణమూ ద్వేషిస్తూ శపిస్తూ వుండేది.

* * *

ఆ రోజు సాయంకాలం గిరిబాబు వచ్చేసరికి కూతురు శైలజని బాగా సింగారించింది సావిత్రి.

గుమ్మంలో అడుగు పెట్టిన గిరిబాబుకు శైలజని చూడగానే సావిత్రి నిర్ణయం అర్థమై పోయింది—అతని మనస్సు ఆనందంతో పురకలు వేసింది. కానీ అతనేమీ ఆ ఛాయలు బయట పెట్టలేదు. అసలే అతనికి సావిత్రి అంటే కాస్త భయం. తనేమన్నా ఆవిడ మనస్సు నొచ్చుకుని అంతా తారుమారు చేసి పరిస్థితులతో రాజీ పడలేక ఆత్మహత్య చేసుకున్నా ఆశ్చర్యపడక్కర్లేదు. అంతటి పిచ్చి మనిషి ఆమె—

కొడుకుతోనే రాజీ పడలేక యిలా వచ్చేసిన వ్యక్తి ఆమె. అందుకని అతనేమీ వ్యక్త పరచలేదు.

శైలజని ఎగాదిగా చూసి 'ఇప్పుడే వస్తానంటూ'' బయటికి వెళ్ళిపోయాడతను. మరో అరగంటకల్లా తిరిగి వచ్చి చేతిలోని పేకెట్ శైలజ చేతికిచ్చి 'ఈ డ్రస్ మార్చుకుని రా' అన్నాడు.

తల్లి వేపు ఓ మారు చూసి వెళ్ళి అయిదు నిమిషాల్లో డ్రస్‌మార్చుకుని వచ్చింది. తర్వాత రిక్షా ఎక్కి అతని వెంట వెడుతోన్న కూతుర్ని చూసి తన్ను తాను నిగ్రహించుకోలేక నట్టింట్లో అలాగే కుప్పగా కూలిపోయి ''భగవాన్! నన్ను క్షమించు. ఏ తల్లీ చేయరాని పని చేస్తున్నాను-'' అని ప్రార్థించింది సావిత్రి. ఆ క్షణంలో ఆమెకి తనకీ కూతురికీ జరిగిన సంభాషణ గుర్తొచ్చింది—

* * *

''అమ్మా!''

తలెత్తింది సావిత్రి.

''గిరిబాబుగారు రాగానే వచ్చేసుకోమ్మా''

ఆ మాట అని తల తిప్పుకుంది శైలజ.

స్థాణువులా అయిపోయింది సావిత్రి.

''బాధ పడకమ్మా! పరిస్థితులు మారాయి. రోజులూ మారాయి. కాలమూ మారింది— కాలాన్ని బట్టి నీతి మారాలి. బ్రతకలేకపోతే చావొక్కటే మార్గాంతరం కాదు. ఎలాగయినా ప్రాణాల్ని నిలుపుకోవటం ముఖ్యం. ఎలా జరగాలో అలా జరిగిపోతూ వుంటుంది. మన ప్రమేయంలేదు యిందులో—నీతి అనీ శీలం అనీ ఏవేవో అనొచ్చు నీవు—వాటిని నమ్ముకుంటే బ్రతకలేం—

ఈ రోజుల్లో మహాపతివ్రతయిన సీతా - సావిత్రి-తార-అహల్యా-ద్రౌపదీ-బ్రతికివుంటే యీ దుర్భర పరిస్థితులు వాళ్ళకీ ఎదురై వుంటే కడుపుకి తగినంత తిండి దొరకటం గగనమై వుంటే-ప్రతి వస్తువు ధరా ఆకాశాన్నంటుతూ వుండి - దాన్ని సంపాదించుకునే మార్గం కనిపించకుండా వుండి వుంటే-వాళ్లు తమ శరీ

రాన్ని బజార్లో పెట్టి అమ్ము...."

"ఇక చాలమ్మా చాలు....నీ యిష్ట .... పెంచి పెద్దచేసి విద్యావంతుడిని చేసిన కొ కు తన మానాన తను పోతూ వుంటే డ్డు పెట్టగలిగావా నేను? నీవూ అంతే-నా ంత దానివి విన్నేం కాపించగలవా? నీ యిష్ట — మనం చేయబోయే ఈ ఘనకార్యానికి దో చచ్చిన సీతా....అ వ మా య ల క్తి ఎందుకు?" అంది మండిపోతున్న గు దేవి అదుపులోకి తెచ్చుకుంటూ.

* * *

తెల్లగా పాలిపోయింది ఆకాశం.

సూర్యోదయం కావటానికి యిం స్త టయం వుంది.

రిక్షాలోంచి దిగుతున్న కూతురుని గాపి నిట్టూర్చింది పావిత్రి.

నిద్రలేమితో దుఃఖంతో ఇద్దరి ళ్లూ ఎర్రగా వున్నాయ్.

కూతురు అందివ్వబోయిన మూరు పా యాల నోటుని తీసుకోలేదు పావిత్రి.

"గొంగళిలో తింటూ వెంట్రుకల్ని లెక్కించటం ఎందుకు?" అనుకుని వెళ్ళి గజేంద్ర దిని రక్షిస్తున్నట్లు చిత్రించిన విష్ణువు కేలెం రు క్రిందవున్న పెట్టెలో పెట్టేసింది శైలజ.

మరో అరగంటలో తలారా స్నానం చేసి వచ్చి "రేపు మరో యింటికి మ దా మమ్మా." అని వెళ్ళి మంచంపై వా పో యింది. శైలజ. మరో అరగంటలో నిదు పో తున్న కూతురిని చూసి నిట్టూర్చింది సా త్రి.

* * *

"ఇదిగో పావిత్రీ! అయిదొందలు! ఈ రోజు అమ్మాయి ఎక్కడికీ వెళ్ళనవస ం లేదు. ఓ మంచి బేరం దొరికింది. ఇన్ కం టాక్స్ ఇన్‌స్పెక్టరు అతను బంగారు పిచు క. అతను నోరెత్తితే చాలు నోట్లు రాల్తా యి. చేయి చాపితే వాలు కోట్లు యిస్తారు అ ా. అతను....లాడ్జిలో దిగాడు. నాకు పాత తే, మీరు ఈ విధంగా వున్నాక అతనెప్పు రాలేదు. అంతెందుకు యీ ఆర్నెల్లలో కు అలాటి బేరం దొరకలేదు. అతనెప్పు డబ్బుని కేర్ చెయ్యడు. రహస్యంగా పరు ని కాపాడగలిగిన స్థలంలో ఆనందం పంచి గల ఆడదానికి ఎన్ని వందలయినా ఇస్తా . అతనికి వచ్చితే శైలజ వంట వండినట్లే ఈ అయిదొందలూ కాక మరోఅయిదొందలం ా ఇస్తాడు—" అని వెళ్ళబోయాడు.

"ఇదిగో-నీ వందా" యిచ్చింది శైలజ.

అతను వెళ్లిపోయాక తన గదిని సాధ్య మైనంతగా అలంకరించింది శైలజ. హాల్లో సోఫా సెట్‌కి కొత్త కవరు తొడిగింది. టేబుల్ క్లాత్ మార్చింది. ఫ్లవర్ వేజ్‌లో పూలు మార్చింది. డోర్ కర్టెన్స్, విండో కర్టెన్స్ అన్నీ మార్చింది. గదిలో సంపెంగలు పరి చిందా అన్నట్లు అమర్చింది.

అతనికై ఎదురు చూడసాగింది.

అప్పుడు దాదాపు ఏడుగంటలై వుంటుంది. చలిచలి గాలులు వీస్తున్నాయ్. తల వాకిటి గ్రీన్ జీరో బల్బ్ మందంగా వెలుగుతోంది.

రిక్షా వచ్చి ఆగింది.

అటూ యిటూ చూసి ఆ యువకుడు ఇంటి మెట్లెక్కి కాలింగ్‌బెల్ నొక్కాడు. పనిమనిషి వచ్చి తలుపు తీసి అతన్ని సాదరంగా ఆహ్వానించి శైలజవున్నగదిలోకి తీసుకునిపోయింది.

* * *

"నోర్ముయ్! నన్ను కాపీ దాన్ని కానీ పల్లెత్తు మాట అనే హక్కు నీకు లేదు దుర్మార్గుడా! మమ్మల్ని తప్పు పడతావురా? ఎన్ని గుండెలురా నీకు? ఇలా అయ్యామనీ యిది నీచమనీ అంటున్నావే? ఇలా కావటానికి కారణం ఎవర్రా?నీవు....నీవు....నీ స్వార్థం-

అందరిలాగా గౌరవంగా బ్రతకాలని నాకూ వుంది. మంచివాళ్ళని మర్యాదస్తులనీ పేరు తెచ్చుకోవాలని నేనూ ఆశించాను. నా కొడుకు మంచి హోదాగల వుద్యోగం చేస్తూ పిల్లా పాపలతో హాయిగా వుంటే చూస్తూ తృప్తిగా బ్రతకాలని నాకూ వుంది.

నా కూతురు తగినవాడిని చేసుకుని వంశ మర్యాదని కాపాడుతూ పుట్టింటి గౌరవాన్ని నిలుపుతూ సాటివారిలో ఔననిపించుకోవాలని నాకూ మనస్సులో వుంది.

కానీ-కానీ—నా కోరికలని నా ఆశలని నాశనం చేసిందెవరు? నన్నూ నా కూతురినీ అన్యాయం చేసిందెవరు?

నోరెత్తకు—

ఆవేశంలో నేను ఏం చేస్తానో నాకేం తెలియటం లేదు. నిన్ను చంపి హంతకురాలిగా పేరు తెచ్చుకోవాలని నాకు లేదు—నిన్ను చంపి అనవసరంగా జైలుకు వెళ్ళి నీకు కీర్తిని కలిగించటం నాకు యిష్టం లేదు.

ఒరేయ్! నీకు తెలియదురా? ఆడదాని మనస్సెంత అగాధమైందో అదెంత కాని పని నయినా ఎలా అవలీలగా ఏ పరిస్థితులలోచేయ గలదో నీకు తెలియదురా? నీకు ఎం.ఏ డిగ్రీ ఇచ్చిన ఏ యూనివర్సిటీలో ఏ ఉపాధ్యాయుడూ నీకు ఇలాటివి చెప్పి వుండర్రా?

నీవు నేర్చుకున్నదంతా స్వార్థం-నీసుఖం నీక్షేమం. నేను అంతేరా? నా సుఖాన్నీ నాకన్న కూతురి సుఖాన్నీ, కోరుకొన్నానురా. మరో ఆరునెలలు యిలాగే సాగివుంటే మరో పూరెళ్ళిపోయి ఈ డబ్బుతో రాజాలాంటి సంబంధం తెచ్చి దానికి పెళ్లిచేసివుండునురా - కట్నం పాతిక వేలంటే నీలాటి కుక్కలు - డబ్బుకు బజార్లో కూరగాయలకంటే చవగ్గా దొరుకుతార్రా? డబ్బు ముందు ఏ దోషాలూ కనిపించవు. ఏ నీచమూ లెక్కకు రాదు. అన్నీ కప్పడిపోతాయిరా—

ఓరేయ్! నీవు నాగువి కాదురా-విషనాగువి. నీవు దానిజీవితాన్ని నాజీవితాన్నీ కాటేశావురా! ఒకటికి రెండుసార్లు మమ్మల్ని నాశనం చేశావు.

డబ్బుంది! భార్య వుంది! హోదావుంది! నీకిదేం బుద్ధిరా? నీవు మగమహారాజువు కాబట్టి ఎలా తిరిగినా ఫరవాలేదంటావా?

ఎందుకురా నోరు పారేసుకుంటావ్?

బ్రతకటానికి ఏం చేసినా తప్పు లేదన్నావు కదరా? బ్రతకటానికేరా మేమిలా తయారైంది. ఇది మా తప్పు కాదురా! పరిస్థితుల ప్రభావం.

కాలం ఎంత క్లిష్టంగా గడుస్తుందో నీకు తెలీదురా. నెల నెలా వందలు తెచ్చుకుంటున్నా, మామగారి ధనం తరక్కుండా మూలుగుతోన్నా, నీకు లంచంపై భ్రాంతి పోలేదురా, ఇలాటి నీ తుచ్ఛ వ్యామోహాలకీ, క్షణిక సుఖాలకీ వందలూ వేలూ ఖర్చు పెట్టటానికి దేశద్రోహివీ ప్రజాద్రోహివీ ప్రభుత్వ ద్రోహివీ అయి దేశద్రోహుల్ని కాపాడుతూ వారినుంచి లంచం తీసుకుంటున్నావ్? వాళ్ళు కొన్ని వేల మంది బీద ప్రజల్ని పీడించి ప్రభుత్వానికి కొన్ని వేలు ముంచి నీలాటి వాళ్ళ ముఖాన అయిదో పదో వందలు విసురుతారు. మీకంటే ద్రోహం చేస్తున్నామా మేము?

నీకు అర్థం కాదురా అవసరమెంత బలవత్తరమైందో. నీకు తెలీదురా!

అవసరమై పరిస్థితులు ప్రతికూలించి అందుకే దోహదంచేస్తే కాలం కాటేసిన నాడు నీవద్ద నీచెల్లెలేకాదురా-నేనుకూడాపడుకుంటా. నిజం. నేనుకూడా ప-డు-కుం-టాను—" ★